క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శనివారం మండల కేంద్రంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ రాములు, ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, మర్రి వసంత, గడ్డం రాములమ్మ తదితరులున్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

వలిగొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.2కోట్ల 50లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్ల నిర్మాణ పనులకు నేడు ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి శనివారం తెలిపారు.

రజక సహకార సంఘం అధ్యక్షుడిగా మురళీకృష్ణ


మురళీకృష్ణ

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో శనివారం ఆదర్శ రజక సహకార సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎలిమినేటి మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడిగా ఎలిమినేటి నరేష్, ప్రధాన కార్యదర్శి పైళ్ల ప్రశాంత్, కోశాధికారిగా అంబోజు శ్రీనువాస్, సహాయ కార్యదర్శిగా వెల్మకన్నె స్వామి, కార్యవర్గ సభ్యులుగా బాసాని రాములు, ఎలిమినేటి సత్తయ్య, ఎలిమినేటి వెంకటేష్, ఎలిమినేటి ప్రశాంత్, పైళ్ళ కిష్టయ్య, ఎలిమినేటి సత్తయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షుడు వెల్మకన్నె సత్యనారాయణ, ఎలిమినేటి బుచ్చయ్య, ఎలిమినేటి నరసింహ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న జయంత్‌కుమార్

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి ప్రాథమిక, జెడ్పీఉన్నత పాఠశాలల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. అదే విధంగా రూ.3.40లక్షల విలువైన స్కూల్‌బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డి.భార్గవి, పి.భాగ్యమ్మ, వైద్యుడు జయంత్‌కుమార్, ఉపాధ్యాయులు రాములు, మోటె సత్తయ్య, నర్సింగ్‌రావు, ఏ.రాజేంద్రప్రసాద్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత


స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న సభ్యులు

భువనగిరి రూరల్: మండలంలోని హన్మాపురం గ్రామంలో ఉన్న జెడ్పీ హైస్కూల్‌లో శనివారం 10వ తరగతి విద్యార్థులకు యువ టీం ఆధ్వర్యంలో కన్వీనర్ సుదగాని రాజు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. 10 జీపీఏ సాధించిన వారికి యువ టీం ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలు ఇచ్చి పైచదువులకు సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, డీటీఏ జిల్లా అధ్యక్షుడు పాశం కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, యువ టీం సభ్యులు, పట్నం ప్రణయ్, వరుణ్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


మాట్లాడుతున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

అడ్డగూడూరు : గ్రామాల్లో యువత క్రీడల్లో రాణించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని డి.రేపాకలో 2014–15పదోతరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఆయన హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం పదేళ్ల క్రీడారంగంపై దృష్టి సారించలేదని, క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం అందకపోవడంతో ఎంతో ప్రతిభ ఉన్న క్రీడాకారుల సైతం వెలుగులోకి రాలేకపోయారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ లింగాల సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు యుగేందర్, చెడ అంబేద్కర్, నర్సయ్య, గురుమూర్తి, పరుశురాములు, నర్సిరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల ఆదర్శపాఠశాల, కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థులకు శనివారం కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జ్యోతి మాట్లాడారు. కుష్టువ్యాధి లక్షణాలను ఆమె విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాము, దుర్గా, వైద్యసిబ్బంది శోభారాణి, సత్తయ్య, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా షాపింగ్ కాంప్లెక్స్ పనులు

- రూ.65లక్షలతో నిర్మాణం.. స్లాబ్‌వరకు పనులు పూర్తి
- త్వరలోనే అందుబాటులోకి
- రైతులకు ప్రయోజనం


నిర్మాణంలో ఉన్న సింగిల్‌విండో షాపింగ్ కాంప్లెక్స్ గోదాం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న నాగార్జున రైతు సేవా సహకార సంఘం (సింగిల్‌విండో) షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఎఫ్‌ఎస్‌సీఎస్ నిధులు రూ.65లక్షల అంచనాతో అప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో అప్పటి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. దీంతో సహకార బ్యాంకు ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో పనులను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం షాపింగ్ కాంప్లెక్స్ గోదాం, స్లాబ్ పనులు పూర్తయ్యాయి. ఈ సంఘంలో మున్సిపాలిటీ, 15 గ్రామ పంచాయతీలకు సంబంధించి 4794 మంది ఓటు హక్కు కలిగి ఉన్న సభ్యులు ఉన్నారు. నాగార్జున రైతు సేవా సహకార సంఘం ఆవరణలోని స్థలంలో మోత్కూరు, రాయగిరి ప్రధాన రహదారికి ఏడు మడగలు, 500మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిపి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సహకార సంఘ భవనం ఇరుకుగా, అసౌకర్యంగా ఉంది. దీంతో మడిగలతో కలిపి గోదాం నిర్మిస్తున్నారు. మడిగల ద్వారా ప్రతి నెలా అద్దెలతో సంఘానికి ఆదాయం సమకూరుస్తారు. సంఘానికి, వస్తువుల విక్రయాలకు వినియోగించుకోవచ్చు. గోదాంలో ఎరువుల బస్తాలు, విత్తనాలు, సబ్సిడీపై వచ్చే వ్యవసాయ సామగ్రిని నిల్వ చేసుకోవచ్చు. షాపింగ్ కాంప్లెక్స్ గోదాం నిర్మాణం పూర్తయితే రైతు సేవా సహకార సంఘానికి ఎంతో ప్రయోజనం చేకూరనుంది.

నెలనెలా ఆదాయం వస్తుంది

"నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ గోదాంతో మడిగల ద్వారా సంఘానికి ఆదాయం రానుంది. నూతన గోదాం నిర్మాణంతో ఎంతో వెసులుబాటు కలుగనుంది. తమ సంఘం ఆధ్వర్యంలోనే గోదాంను నాణ్యతతో నిర్మిస్తున్నాం.
– కె.వరలక్ష్మి, సీఈఓ

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డీఈఓ నారాయణరెడ్డి

భువనగిరి: విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని డీఈఓ నారాయణరెడ్డి అన్నారు. భువనగిరిలోని జీనియస్ హైస్కూల్ 12 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం ఆ పాఠశాలలో వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి, పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పారిశుద్ధ్య వారోత్సవాలు

బొమ్మలరామారం : మండల వ్యాప్తంగా ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం మండలంలోని రామస్వామితండాలో పరిసరాల పరిశుభ్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, పంచాయతీ కార్యదర్శులు జనగాం శేఖర్‌గౌడ్, రామానుజారెడ్డి, భాను జీపీసిబ్బంది పాల్గొన్నారు.
తుర్కపల్లి: మండల వ్యాప్తంగా ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా శనివారం తుర్కపల్లిలో మురుగు కాలువలు శుభ్రం చేసి ఆయిల్స్ బాల్స్, సోడియం హైడ్రోక్లోరైడ్ ద్రావణం చల్లారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీఓ, కార్యదర్శులు పాల్గొన్నారు.
భువనగిరి రూరల్: మండలంలో పారిశుద్ధ్య వారోత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం తాజ్‌పూర్‌లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీఓ అనురాధ, ఎంపీపీ నరాల నిర్మల వెంకటేశ్‌యాదవ్, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, వెంకటేశం, కృష్ణ, శివానంద్ పాల్గొన్నారు.

రాష్ట్ర హక్కులను కాపాడేది బీఆర్‌ఎస్ పార్టీయే


సమావేశంలో పాల్గొన్న నాయకులు

బీబీనగర్ : తెలంగాణ ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ రాష్ట్ర హక్కులను కాపాడే ఎకైక పార్టీ బీఆర్‌ఎస్ అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న రోజుల్లో రైతులకు అన్యాయం జరగకుండా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తిచూపేందుకు కేసీఆర్ సభ నిర్వహిస్తున్నారని అన్నారు. రైతుల హక్కులను కాలరాస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నాడని సరైన బుద్ధి చెప్పేరోజు వస్తుందన్నారు. నల్లగొండ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం


మోత్కూరు : ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లిలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సాధించిన విజయాలను కరపత్రాల ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, మండల ఇన్‌చార్జ్ గుజ్జుల సురేందర్‌రెడ్డి, బీజేవైఎం స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆలె చిరంజీవి, గావ్‌చలో అభియాన్ కన్వీనర్ కంచర్ల గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేతనాలు అందించేది కేంద్రమే

మోత్కూరు : ఉపాధిహామీ కూలీలకు వేతనాలు అందించేది కేంద్ర ప్రభుత్వమేనని కూలీలందరూ గుర్తించాలని స్టేషన్‌ఘనపూర్ బీజేపీ ఇన్‌చార్జ్ తుమ్మల మురళీధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పాలడుగు గ్రామంలో జరిగిన గావ్ ఛలో...బస్తీ చలో కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఉచిత వ్యాక్సిన్, సీసీరోడ్లు, మరుగుదొడ్లు, డంపింగ్‌యార్డు, నర్సరీ, ఉపాధిహామీ వేతనాలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. సకాలంలో వేతనాలు అందేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఏనుగు జితేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు గూడె మధుసూదన్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి గుంటి సతీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రాదారపు మల్లేష్, బూత్ అధ్యక్షుడు కొంపల్లి గణేష్, బరిగెల శేఖర్, అజయ్, ఎం.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై డీటీయూ పోరాటం


కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

మోత్కూరు : ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యావ్యవస్థలోని సమూలాత్మక మార్పుల కోసం ధర్మా టీచర్స్ యూనియన్ (డీటీయూ) పోరాడుతుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి దామెర ఉపేందర్, జిల్లా కన్వీనర్ ఎర్ర సుధాకర్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా ఏర్పడిన ధర్మా టీచర్స్ యూనియన్ కరపత్రాలను హన్మంతు ముదిరాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులందరినీ నూతనంగా ఏర్పడిన డీటీయూలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం మండల కన్వీనర్లు డప్పు భిక్షమయ్య, యాదగిరి, మహేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


చౌటుప్పల్ : ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు


భువనగిరి రూరల్ : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు


రామన్నపేట : విద్యార్థులతో ఉపాధ్యాయులు

భువనగిరి రూరల్ : భువనగిరి మండలం నమాత్‌పల్లి గ్రామంలోని జెడ్పీ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుదా రమ, మాజీ ఉపసర్పంచ్ పబ్బతి రాములు, సింగిల్‌విండో మాజీ వైస్ చైర్మన్ జంగయ్య యాదవ్, ఎస్‌ఎంసీ చైర్మన్ రఘుపతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి బోధనలు చేసి విశేషంగా ఆకట్టుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.సురేందర్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ వర్కాల రఘురాం, ఉపాధ్యాయులు సుధారాణి, సుజాత, ప్రభావతి, ప్రవీణ్, నిర్మల, రజిని, వనిత పాల్గొన్నారు.
రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతంర ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.కనకసేన, ఉపాధ్యాయులు గణేష్, గోపాల్‌రెడ్డి, యోగితాబాలి, భార్గవి పాల్గొన్నారు.

ఆనంద్‌కుమార్‌కు ఎంపీ టికెట్ కేటాయించాలి


మహాసభలో మాట్లాడుతున్న ఆనంద్‌కుమార్

ఆలేరురూరల్ : కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మోసెస్ ఆనంద్‌కుమార్‌కు వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని తెలంగాణ పాస్టర్స్ అధ్యక్షుడు ఎం.అహరున్, జనరల్ సెక్రెటరీ కె.ఎం శంషాన్, రాష్ట్ర ఫెలోషిప్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో 9వ వార్షిక క్రీస్తు సువార్త రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడారు. దేశంలో క్రైస్తవులను జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలన్నారు. అనంతరం మోసెస్ ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందే వరకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అమోస్, ఫెజీరార్ రుబెన్, అన్ని జిల్లాల పాస్టర్లు పాల్గొన్నారు.

13న బీఆర్‌ఎస్ సభను జయప్రదం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


చౌటుప్పల్ : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : నల్లగొండ పట్టణంలో ఈనెల 13న నిర్వహించ తలపెట్టిన బీఆర్‌ఎస్ బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో సభకు సంబంధించి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రంలో పనితనంతోనే పదేళ్లపాటు అధికారంలో కొనసాగిందని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీది మాత్రం పూర్తిగా పగతనమేనని ఆరోపించారు. ప్రజలకు మంచి చేయాల్సిన ప్రభుత్వం, నాయకత్వం పూర్తిగా కక్ష సాధింపు కోసమే పనిచేస్తుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మునుగోడు ఇన్‌చార్జ్ నందికొండ శ్రీధర్, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు డిల్లీ మాధవరెడ్డి, అల్మాసిపేట కిష్టయ్య, వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

సంస్థాన్ నారాయణపురం : నల్లగొండ పట్టణంలో ఈనెల 13న నిర్వహించే బీఆర్‌ఎస్ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పుట్టపాకలో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. పార్టీ కార్యకర్త శ్రీను మృతి చెందడంతో పార్టీ సభ్యత్వ బీమా కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును మృతుడి భార్య శోభకు అందజేశారు. సమావేశంలో సభ ఇన్‌చార్జ్ శ్రీధర్, పాల్వాయి స్రవంతి, గడ్డం మురళీధర్‌రెడ్డి, వీరమళ్ల భానుమతి, వెంకటేశం, జక్కిడి జంగారెడ్డి, శివరాత్రి విద్యాసాగర్, దోనూరి జైపాల్‌రెడ్డి, మన్నె ఇంద్రసేనారెడ్డి, దేప విప్లవరెడ్డి, లక్ష్మయ్య, పాండురంగం పాల్గొన్నారు.
అడ్డగూడూరు : నల్లగొండ పట్టణంలో ఈనెల 13న నిర్వహించే బీఆర్‌ఎస్ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నల్లగొండ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు, పూలపల్లి జనార్దన్‌రెడ్డి, అంథోని, దేవగిరి, వడకాల రణధీర్‌రెడ్డి, బాలరాజు, పరమేష్, అరవింద్, రమేష్, కిరణ్, రవి, నరేష్ పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్ : ఈనెల 16న జరిగే దేశవ్యాప్తం సమ్మెలో మున్సిపాలిటీ కార్మికులు పాల్గొనాలని మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మాయ కృష్ణ అన్నారు. శనివారం సమ్మెకు సంబంధించిన నోటీస్ కమిషనర్ నాగిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాయ కృష్ణ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగులకు, కార్మికులకు భద్రత లేకుండా పోయిందన్నారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ గంధమల్ల మాతయ్య, సంతోష్ పాల్గొన్నారు.

కార్మిక సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం

చౌటుప్పల్ : పట్టణంలో పలు కార్మిక సంఘాల నాయకులు శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ, బీఆర్‌టీయూ, ఏఐటీయూసీ, నాయకులు పాల్గొని ఈనెల 16న నిర్వహించే ఆలిండియా సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు ఎండీ.పాషా, డిల్లీ మాధవరెడ్డి, పిల్లి శంకర్, బూరుగు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, గంగదేవి సైదులు, బాలయ్య, నందీశ్వర్, దాసు, శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, శివ, శంకర్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి


పరీక్షప్యాడ్లు పంపిణీ చేస్తున్న సాయికుమార్

రామన్నపేట : విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కూనూరు సాయికుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బోగారం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షప్యాడ్లు, పెన్నులు బహూకరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ కడారి పాపయ్య, హెచ్‌ం ఎం.వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు విఘేశ్వరరాణి, వై.శ్రీలత, శంకరయ్య, శ్రీవాణి పాల్గొన్నారు.

వరి పంటల పరిశీలన

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని వరిపంటలను ఏఈఓ మనీష శనివారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడారు. వరిపంటలో కాండం తొలుచు పురుగును గమనించినట్లు, కాండం తొలుచు పురుగు నివారణకు కార్టపైడ్రోక్లోరైడ్ ఒక లీటరు నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.

స్వామినాథన్‌కు భారతరత్న ఇవ్వడం హర్షణీయం

భూదాన్‌పోచంపల్లి : హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ఇవ్వడం హర్షనీయమని, కాని స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేసినప్పుడు ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని రైతు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శులు కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఈనెల 16న నిర్వహించే దేశవ్యాప బంద్ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, రైతులు రాంరెడ్డి, బాలెం మల్లేశ్, సత్తిరెడ్డి, పెద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, యాదయ్య, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

పీవీకి భారతరత్నపై హర్షం

భువనగిరిటౌన్ : భారత మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించడం హర్షణీయమని బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకవరం రమేష్ అన్నారు. బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు పాలెం రామకృష్ణారావు, ఉమాశంకర్‌రావు, రామేశ్వరరావు, రాంమోహన్‌రావు, రత్నపురం బలరాం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆస్పత్రికి వీల్‌చైర్స్ అందజేత

భువనగిరి : పట్టణంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రితో పాటు 9ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ పరిపూర్ణచారి చేతుల శనివారం వీల్‌చైర్స్‌ను అందజేశారు. క్లబ్ సభ్యుడు ఎంపల్ల బుచ్చిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వీల్‌చైర్స్‌ను బహూకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సైన్స్ ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపిక

చౌటుప్పల్ : పట్టణంలోని బ్రిలియంట్ హైస్కూల్‌కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి బి.శివ రామ్‌చరణ్ రాష్ట్రస్థాయిలో సైన్స్ ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికయ్యాడు. యాదాద్రి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌లో తాను రూపొందించిన సాండ్‌స్కోప్ నిర్వాహకులు ఉత్తమ ఎగ్జిబిట్‌గా గుర్తించారు. ఆ మేరకు విద్యార్థిని డీఈఓ కార్యాలయం రాష్ట్రస్థాయి సైన్స్ ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని హెచ్‌ఎం మణిపాల్‌రెడ్డి సన్మానించారు. అదే విధంగా సైన్స్ ఉపాధ్యాయుడు కానుగు సతీష్‌ను అభినందించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ నాగమణి, నరేష్, నాగు, ఇంతియాజ్, బ్రహ్మచారి, శిల్ప, నవనీత పాల్గొన్నారు.

సర్వే చేపట్టాలని కలెక్టర్‌కు వినతి

చౌటుప్పల్ : పట్టణంలోని వలిగొండ రోడ్డులో గల 113, 114 సర్వేనంబర్‌లోని ప్రభుత్వ భూమిలో మరోసారి సర్వే చేయాలని కోరుతూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షుడు ఊదరి శ్రీనివాస్ శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

నేటి నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

యాదగిరిగుట్ట : పట్టణ పరిధిలోని యాదగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సర ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రామానుజాచార్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోచంపల్లి నూతన ఎస్‌ఐగా భాస్కర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండల నూతన ఎస్‌ఐగా కంచర్ల భాస్కర్‌రెడ్డి శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ రూరల్ ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన బదిలీపై పోచంపల్లికి వచ్చారు.

బీబీనగర్ ఎస్‌ఐగా రమేష్

బీబీనగర్ : మండల ఎస్‌హెచ్‌ఓగా రమేష్ శనివారం బాధ్యతలు చేపట్టారు. యాదిగుట్టలో విధులు నిర్వహించిన ఎస్‌ఐ రమేష్ బీబీనగర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం విధులు నిర్వర్తించిన ఎస్‌ఐ యుగేందర్ పోచారంలోని ఐటీ కారిడార్‌కు బదిలీపై వెళ్లారు.

కార్యదర్శిని బదిలీ చేయాలని వినతి

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మాసాయిపేట గ్రామపంచాయతీ కార్యదర్శి కవితను బదిలీ చేయాలని గ్రామానికి చెందిన పలువురు ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యదర్శి విధులు సరిగ్గా నిర్వర్తించడం లేదని, పది సంవత్సరాలు ఒకే గ్రామంలో పనిచేయడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని, వెంటనే ఆమెను బదిలీ చేసి, కొత్త వారిని నియమించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎండీ యాకుబ్, వినోద్, కళ్లెం జహంగీర్‌గౌడ్ తదితరులున్నారు.

ఆహ్వానపత్రిక విడుదల

మోత్కూరు : ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఈనెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని మోత్కూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎ.సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం మోత్కూరు ప్రాంతీయ కార్యాలయంలో సమావేశాల ఆహ్వానపత్రికను ఆయన విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్న, సీనియర్ నాయకులు వారాల యాదగిరి, దునుక సోమేశ్వర్, తౌర్ర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.


కబ్జాదారుల నుంచి రక్షించాలి

భువనగిరి క్రైం : తన భూమిని కబ్జా చేయడంతో పాటు తనను చంపేందుకు ప్రయత్నం చేస్తున్న పాముశెట్టి ప్రకాశ్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డీసీపీ రాజేష్‌చంద్రాకు బాధితుడు ఖాజా మోయినుద్దీన్ శనివారం ఫిర్యాదు చేశారు. మండలంలోని కూనూరులో సర్వే నంబర్ 34అ2లో తన మూడెకరాల భూమిని కబ్జా చేసేందుకు ప్రకాష్ మరికొందరు ప్రయత్నం చేస్తున్నారని, తనను చంపేందుకు కుట్రలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బెయిల్‌పై బయట తిరుగుతున్న ప్రకాష్ బెయిల్‌ను రద్దు చేయాలన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

మోటకొండూర్ : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వంగపల్లి చిరంజీవి, గౌరవ అధ్యక్షుడిగా గంధమల్ల చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా పల్లె మైసయ్య, గంధమల్ల అశోక్, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా బొట్ల జహంగీర్, సాయి, పరమేష్, అశోక్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కూరెళ్ల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ క్యాసగల్ల రమేష్ తదితరులు ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణంలోని నల్లగొండ చౌరస్తా వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ, శోభాయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను హిందూ వాహిని పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు శివగణేష్ మాట్లాడారు. ఈనెల 25న శివాజీ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంత కమిటీ సభ్యులు గీస ఆనంద్, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సంఘచాలక్ బాదం ప్రకాష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, కౌన్సిలర్లు ఉదయగిరి విజయ్‌కుమార్, రత్నపురం బలరాం, పంగరెక్క స్వామి, హిందూవాహిని కార్యకర్తలు కడారి శివ, భరత్, శ్రీధర్, అనిల్, ప్రవీణ్ ఉన్నారు.

తెలంగాణ ఉద్యమకారుడు శ్రీనివాస్ మృతి

భువనగిరి క్రైం : పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు రావుల శ్రీనివాస్ అనారోగ్యంతో శనివారం సాయంత్రం మృతి చెందాడు. శ్రీనివాస్‌కు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.